www.prajasakti.com

ప్రజాశక్తి

శుక్రవారం 5 మే 2023

5



డాక్టర్ బిఆర్.అంబేద్కర్

కోనసీమ

తాగునీటి ఇబ్బందుల నివారణకు చర్యలు

ప్రజాశక్తి- రాజోలు

నియోజక వర్గంలో ప్రజలకు తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటామని రాజోలు ఎంఎల్ఎ రాపాక వరప్రసాదరావు అన్నారు. గురువారం కాట్రేనిపాడులో తాగునీటి పైపులైన్ ఏర్పాటు పనులకు శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ సుమారు రూ 26లక్షలతో పైపులైను ఏర్పాటు చేస్తున్నామన్నారు. జలజీవన్ పథకంతో నియోజకవర్గంలో ఉన్న ప్రతి ఇంటికీ ఉచితంగా తాగునీటి కుళాయి ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో రాజోలు జెడ్‌పిటిసి సభ్యురాలు మట్టా శైలజ, స్థానిక సర్పంచ్ శ్రీనివాస్ గ్రామస్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంఎల్ఎ వరప్రసాదరావు

అన్నదాతకు అపార నష్టం

- కళ్లాల్లో తడిచిన ధాన్యం
- ప్రభుత్వం ఆదుకోవాలని రైతుల విజ్ఞప్తి

ప్రజాశక్తి-యంత్రాంగం

అకాల వర్షాలు అన్నదాతకు తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి. వర్షాలకు కళ్లాల్లో ధాన్యం తడిచిపోయింది. కొద్దిరోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు ధాన్యం మొలకెత్తి, రంగుమారింది.

మండపేట ఐదు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు 33 వేల ఎకరాల్లో ధాన్యం మొలకెత్తడం, రంగు మారడం జరిగిందని జిల్లా వ్యవసాయ అధికారి కె.నాగేశ్వరరావు తెలిపారు. గురువారం మండలంలోని పాలతోడు, వెలగతోడు తదితర గ్రామాల్లో ఆయన తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. 20,500 మెట్రిక్ టన్నుల ధాన్యం కల్లాలోనే ఉందని అంచనా వేసినట్టు ఆయన తెలిపారు. ధాన్యం తరలింపునకు, కోతలకు ప్రతికూల పరిస్థితులు నెలకొన్నాయని రైతులు తెలిపారు. కళ్లాలు పూర్తిగా బురదమయం కావడంతో వరికోత మిషన్లు బురదలో చిక్కుకుపోతున్నాయి. రాబోయే 24 గంటల్లో మరోసారి వర్షం కురిస్తే రైతులు పూర్తిగా నష్టపోయే పరిస్థితులు నెలకొన్నాయి.

అన్నదాతకు అదనపు భారం

అకాల వర్షాల కారణంగా వరికోతలు అన్నదాతకు అదనపు భారంగా మారిపోతున్నాయి. సాధారణంగా పొడి వాతావరణం ఉండే సాధారణ హార్వెస్టర్లు గంట వ్యవధిలో ఎకరా వరి కోస్తాయి. దీంతో ఎకరాకు గరిష్టంగా రూ.2 వేల ఖర్చు అవుతుండేది. కానీ వర్షాల కారణంగా



మొలకెత్తిన ధాన్యాన్ని చూపుతున్న దృశ్యం

ఫోర్‌వీలర్‌తో కోయించాల్సి వస్తోంది. అకాల వర్షల కారణంగా తీవ్రగా నష్టపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పొలల్లో ఉన్న ధాన్యాన్ని ఒడ్డుకు చేర్చేందుకు అష్టకష్టాలు పడుతున్నారు. కల్లాల చూట్టూ చేరిన నీటిని కూలీల సాయంతో తొలగిస్తున్నారు. ధాన్యాంలో తేమ శాతం తగ్గించేందుకు రోడ్లపై ధాన్యాన్ని ఆరబేడుతున్నారు.

రామచంద్ర పురం అల్పపీడన ద్రోణి ప్రభావంతో కురుస్తున్న వర్షాలు గురువారం కొనసాగాయి. దీంతో దాల్వా రైతులు మరింత ఆందోళనకు గురవు తున్నారు. తడిచిన ధాన్యం ఆరబెట్టుకునేందుకు ప్రయత్నాలు చేస్తుండగా అకస్మాత్తుగా కోరుతున్న వర్షాలకు మళ్లీ దాన్ని బరకాలతో కప్పు పెట్టుకోవాల్సి వస్తుంది. దీంతో రైతులంతా మెయిన్ రోడ్ల వెంబడి ధాన్యంరాశుల వద్దనే పడిగాపులు పడుతున్నారు. వెంటనే ధాన్యం కొనుగోలు ప్రారంభించాలని రైతులు కోరుతున్నారు. **ఆలమూరు** కొద్ది రోజులుగా మండల పరిధి 15 రెవెన్యూ గ్రామాల్లో కురుస్తున్న అకాల వర్షాలకు రైతన్నలు పూర్తిగా నష్టపోయారు. అకాల వర్షాలతో వందల ఎకరాల వరి పంట నీట మునిగింది. కల్లాలపై రైతులు ఆరబెట్టిన ధాన్యం తడిసి ముద్దయింది. దీంతో మొలకెత్తిన ధాన్యం చూసి నష్టాన్ని తలుచుకుంటూ రైతు కుదేలయ్యాడు. ఇప్పటికైనా రైతుల ఆవేదన పట్టించుకుని ఆదుకోవడానికి ప్రభుత్వం ముందుకు రావాలని కోరుతున్నారు. గురువారం నాటికి ఇంకా కొన్ని వందల ఎకరాల వరి ధాన్యం కల్లాలపై నీట మునిగి మొలకలు వచ్చాయి. అలాగే కోత కోయలేని వరి చేలు నేలను అంటడంతో వరి మొలకలు నారుమళ్లను తలపిస్తున్నాయి. ఇప్పటికయినా అధికారులు తక్షణం స్పందించి వేగవంతంగా తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోరుతున్నారు.

దెబ్బతిన్న వరిచేల పరిశీలన

కపిలేశ్వరపురం అకాల వర్షాలతో నష్టపోయిన రైతుల ధాన్యానికి మద్దతు ధరతో పాటు నష్టపరిహారం ఇవ్వాలని ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని అచ్యుతాపురం, కాలేరు, వెదురుమూడి, అంగర, పడమర ఖండ్రిక, టేకి, మాచర గ్రామాల్లో పర్యటించి గురైన పంట పొలాలు తడిసిన మొలకెత్తిన ధాన్యం రాశులను ఎంఎల్ఎ వేగుళ్ల పరిశీలించారు. **మామిడికుదురు(పి.గన్నవరం)** అకాల వర్షాలతో నష్టపోయిన పంట పొలాల పరిశీలనలో భాగంగా ఈ అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గ టిడిపి పార్టీ ఇంఛార్జ్ జియం హరీష్ బాలయోగి పి.గన్నవరంలో గురువారం జిల్లాలోని పలు మండలాల్లో పాడైపోయిన వరి పంటను పరిశీలించారు. అనంతరం పి.గన్నవరం మండల తహశీల్దారుకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని టిడిపి నాయకులతో కలసి వినతిపత్రాన్ని అందజేశారు.

ఎకరాకు రూ.25 వేల నష్టపరిహారం ఇవ్వాలి

సిపిఎం జిల్లా కన్వీనర్ వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి-అమలాపురం

అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25 వేల నష్టపరిహారాన్ని అందించాలని సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అకాల వర్షం జిల్లాలో రైతులను నిండా ముంచిందని వరి, ఇతర పంటలకు కూడా పూర్తి స్థాయిలో నష్టం వాటిల్లిందన్నారు. పంట చేతికి వచ్చే సమయంలో వర్షం వల్ల రైతులు ఇబ్బందులకు గురయ్యారని అన్నారు. ప్రభుత్వం తరుపున రైతులను ఆదుకోవాలని కోరారు. పంట నష్టం అంచనాలను వేసి వాటిని త్వరితగతిన పూర్తి చేసి రైతులకు నష్టపరిహారాన్ని అందిం చాల్సిందిగా కోరారు. అలాగే కౌలు రైతులకు కూడా నష్టపరిహారం అందేలా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. తడిచిన ధాన్యాన్ని ఎటువంటి షరతులు లేకుండా కొనుగోలు చేసేలా చర్యలు చేపట్టాలని అలాగే లంక ప్రాంతాలో అంతర పంటలకు నష్టపరిహారం ఇవ్వాలని కోరారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్

ప్రజాశక్తి-మండపేట

అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కె.కృష్ణవేణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణ శివారు ఏడిద రోడ్డులోని కుళ్లిపోయిన వరి పనలను ఆమె రైతు, పారిశుధ్య కార్మిక సంఘ నాయకులు జి.అనిల్ కుమార్, కొమరపు నరేంద్ర కుమార్ లతో శుక్రవారం పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ తడిసిన ధాన్యాన్ని నిబంధనలు సడలించి ప్రభుత్వం కనీస మద్దతు ధరకు ప్రతిగింజ కొనుగోలు చేయాలన్నారు. కొన్ని ప్రాంతాల్లో వరిచేలు కోత కోయకుండానే కుళ్లిపోతున్నాయని, నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలన్నారు. ఆ నష్టపరిహారం పూర్తిగా కౌలురైతుల ఖాతాలోనే వేయాలన్నారు. కౌలు రైతులను గుర్తించి వారికి గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. ఎకరానికి రూ.35 వేల వరకు పెట్టుబడి పెట్టామని అకాల వర్షం కారణంగా తీవ్రంగా నష్టపోయామని రైతులు తమ గోడును వెళ్లబోసుకున్నారు.



కుళ్లిన వరి పనలను పరిశీలిస్తున్న కృష్ణవేణి

రైతులకు అండగా ఉంటా

జిల్లా పర్యటనలో

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు

ప్రజాశక్తి-యంత్రాంగం

ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర అందించేవరకూ అండగా వుంటానని టిడిపి జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. జిల్లాలో అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించేందుకు ఆయన గురువారం ఆలమూరు, మండపేట, రామచంద్రపురంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన రైతులను పరామర్శించి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం మెడలు వంచి రైతులకు గిట్టుబాటు ధర అందించేవరకు అండగా వుంటానని అన్నారు.

ఆలమూరు రాష్ట్రంలో రైతన్నల పరిస్థితి అగమ్య గోచరంగా ఉందని వారి బాధలు వర్ణనాతీతమని చంద్రబాబు అన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరిలో అకాల వర్షాలతో నష్టపోయిన పంట పొలాలను పరిశీలించి, రైతులకు భరోసా ఇచ్చే కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా మండలంలోని జొన్నాడ సెంటర్ కి గురువారం రాత్రి 8 గంటల ప్రాంతంలో చేరుకున్నారు. అముందుగా ఆయనకు పుష్పగుచ్ఛం ఇచ్చి ఘన స్వాగతం పలికారు. అలాగే స్థానిక రైతులు, ముఖ్య నాయకులతోపాటు కలసి ఆయనకు వినతిపత్రాన్ని అందజేసారు. ఇందులో రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు, కొత్తపేట నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ బండారు సత్యానందరావు తనయుడు యువనాయకులు బండారు సంజీవ్, తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి ఆకుల రామకష్ణ, తదితరులు ఉన్నారు. **మండపేట** అకాల వర్షాలకు కుదేలైన రైతులకు భరోసా ఇచ్చేందుకు ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో పర్యటిస్తున్న చంద్రబాబుకు మండపేటలో ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ అకాల వర్షాలకు రైతులు చితికిపోయారన్నారు. వరిపంట వేసిన రైతులంతా చాలా ఇబ్బందులు పడే పరిస్థితులు నెలకొన్నాయన్నారు. వరి వేసుకున్న రైతు పరిస్థితి ఉరేసుకునేలా వచ్చిందన్నారు రైతులు ధైర్యంగా ఉండాలన్నారు. తుఫాను వస్తుందని రైతులకు ముందుగా ప్రభుత్వం హెచ్చరించలేదని రైతులకు గోను సంచులు కూడా ఇవ్వడంలేదని పండించిన ధాన్యాన్ని తరలించే పరిస్థితి లేదని ఈ ప్రభుత్వం చేతకానితనం తేటతెల్లం అవుతుందన్నారు. హమాలీ చార్జీలు, ట్రాన్స్ పోర్ట్ చార్జీలు రైతులే చెల్లించాల్సి వస్తోందన్నారు. ధాన్యం కొనుగోలుపై ప్రభుత్వ పర్యవేక్షణ లేదని రైస్ మిల్లర్స్ అధ్యక్షుడు, సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ లు కలిసి రైతులను దగా చేస్తున్నారన్నారు కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఉంగరాల రాంబాబు పార్టీ నాయకులు పాల్గొన్నారు. **రామచంద్రపురం** రామచంద్రపురం విచ్చేసిన చంద్రబాబుకు ఇక్కడ రైతులు వినతిపత్రం అందజేశారు. ధాన్యం మిల్లులో నూక అయ్యే ప్రమాదం ఉన్నందున, మిల్లర్లును ఆ ధాన్యం తీసుకొనేలా ప్రభుత్వంతో ఆదేశాలు ఇప్పించాలని,లేని పక్షంలో రైతులు అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటారని, ప్రభుత్వ నిబంధనలు పూర్తి గా సడలింపు చేయాలని కోరారు. అన్ని రకాల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేయించేలా చూడాలన్నారు. రామచంద్రపురం నియోజక వర్గ కంటెస్టడ్ ఇండిపెండెంట్ ఎంఎల్ఎ అభ్యర్థి యర్రంశెట్టి రామరాజు, పామర్తినారాయణమూర్తి, కోటిపల్లి శ్రీను, తదితరులు చంద్రబాబుకు వినతి పత్రం ఇచ్చిన వారిలో ఉన్నారు.



మండపేటలో మాట్లాడుతున్న చంద్రబాబు

సిసి రోడ్డుకు శంకుస్థాపన

ప్రజాశక్తి-కొత్తపేట

స్థానిక కమ్మిరెడ్డిపాలెం నందు సుమారు రూ.5 లక్షల మండల పరిషత్ నిధులతో మంజూరైన సిసి రోడ్డుకు గురువారం శంకుస్థాపనచేశారు. గ్రామాలు అభివృద్ధే ధ్యేయంగా ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి ఆదేశాల మేరకు మండల పరిషత్ నిధులను మంజూరు చేసి గ్రామాల వారిగా సమస్యలను గుర్తించి వాటిని నెరవేరుస్తున్నామని ఎంపిపి ఎమ్.గంగాధర్ అన్నారు అభివృద్ధి కార్యక్రమాల్లో జెడ్‌పిటిసి సభ్యుడు గూడపాటి రమాదేవి, అమలాపురం అడా ఛైర్మన్ గొల్లపల్లి డేవిడ్ రాజ్, గూడపాటి ప్రవీణ్ కుమాం పాల్గొన్నారు.



పింఛను అందజేస్తున్న సర్పంచ్ రామచంద్రరావు

రూ.10వేల పింఛను అందజేత

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

మునిపల్లి కాలనీకి చెందిన తోరం అర్జువతి కిడ్నీ వ్యాధితో బాధపడుతోంది. బాధితురాలికి డయాలసిస్ నిమిత్తం సర్పంచ్ యర్రంశెట్టి రామచంద్రరావు రూ.10 వేల పింఛను మంజూరు చేయించారు. మంజూరైన పింఛను ను గురువారం బాధితురాలు అర్జువతికి సర్పంచ్ రామచంద్రరావు అందజేశారు.

నిత్యాన్నదానానికి విరాళాలు

ప్రజాశక్తి -మామిడికుదురు

అప్పనపల్లి బాలబాలాజీ శాశ్వత నిత్యాన్నదానానికి గురువారం చిన కొత్తలంక వాసులు కముజు గోపాలం జాపకార్థం కుటుంబసభ్యులు సురేష్ కుమార్, మహేశ్వర రావు, దివ్య శ్రీజ్యోతిలు రూ.10 వేల విరాళం అందజేశారు. గుడివాడ వాసు లు కరి హేమంత కుమార్ 200 కేజీల శనగపప్పు, యానాం వాసులు పినిశెట్టి సత్యనారాయణ 286 కేజీల బియ్యం విరాళాలుగా ఇచ్చినట్టు కార్య నిర్వాహణా ధికారి డి.రామవర ప్రసాద రావు తెలిపారు. దాతలకు స్వామి వారి చిత్ర పటాలు, ప్రసాదం ఛైర్మన్ చిట్టూరి రామకృష్ణ, సభ్యులు అందచేశారు.

కార్టూ'నిజం'



అక్రమ ఆక్వా చెరువుల తవ్వకాలు నిలిపివేయాలి

ప్రజాశక్తి -మామిడికుదురు

మగటపల్లి లో పంట పొలాలు మధ్య ఆక్వా అక్రమ ఉప్పు నీటి చెరువులు నిలుపుదల చేయాలంటూ గురువారం రైతులు తహశీల్దార్ కార్యా లయం వద్ద గురువారం ధర్నా చేశారు. అనంతరం తహశీల్దార్ ఎమ్.నాగలక్ష్మమ్మ కి వినతి పత్రం అందచేశారు. 28ఎకరాలు మధ్య 5ఎకరాలలో ఉప్పు నీటి చెరువులు తవ్వుతుండటం తో చుట్టూ ఉన్న వరి, కొబ్బరి పంటలు దిగుబడి తగ్గి నష్టతున్నామని రైతులు అన్నారు. మంచి నీటి బావులు కలుషితమ వుతున్నాయని, నివాస గృహాలకు నష్టం వాటిల్లు తోందని అన్నారు. ఈ విషయంపై ఉన్నతాధికారులకు విన్నవించామన్నారు. ప్రభుత్వ జిఒ ప్రకారం సర్వే చేసి చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ తెలిపారు.



తహశీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న రైతులు

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-కొత్తపేట

కరెంట్ షాక్ వల్ల తీవ్రంగా గాయపడ్డ దొంగ రామకృష్ణకు వైద్య చికిత్స నిమిత్తం గురువారం రూ.45 వేలు ఆర్థిక సాయం మండల యువజన సంఘ సభ్యులు అందజేశారు. కొత్తపేట మండలం పెద్ద రాముడు నూతి మెరక గ్రామానికి చెందిన దొంగ రామకష్ణ కరెంట్ షాక్ వల్ల తీవ్రంగా గాయపడి రావులపాలెం భవాని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. రామకష్ణ కుటుంబ ఆర్థిక పరిస్థితి తెలుసుకొని కొత్తపేట మండల యువ శెట్టిబలజ సంఘం వారు రూ.35 వేలు, హైదరాబాద్ కుత్బుల్లాపూర్ శెట్టిబలిజ యువజన సంఘం వారు రిపోర్టర్ ఇళ్ళ విక్రమ్ ద్వారా రూ.10 వేల మొత్తం 45 వేల రూ. ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో కొత్తపేట మండల శెట్టిబలిజ యువజన సంఘం అధ్యక్షులు బొక్కా ప్రసాద్, గౌరవ అధ్యక్షులు యనమదల శ్రీనివాస్, సెక్రెటరీ శీలం కొండబాబు, ఖండ్రిగ ఉప సర్పంచ్ కడలి పార్థసారథి, ట్రెజరరీ మామిడిశెట్టి బాలాజీ, జాయింట్ సెక్రటరీ కడలి భీమా, కేత సతీష్, కముజు శ్రీను, కుడిపుడి గణపతి, కొప్పిశెట్టి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.



సాయం అందజేస్తున్న శెట్టిబలిజ సంఘం

విలసవిల్లిలో ఆధార్ కేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి -ఉప్పలగుప్తం

విలసవిల్లి గ్రామ సచివాలయంలో నూతనంగాఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.ఆధార్ కేంద్రాన్ని గురువారం సర్పంచ్ సలాది ఊర్మిళాదేవి పరిశీలించారు. ఆధార్ కేంద్రం ద్వారా అందుతున్న సేవలను ఆమె అడిగి తెలుసుకున్నారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రం ద్వారా పూర్తిస్థాయిలో సేవలు అందుతాయని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ ఊర్మిళాదేవి కోరారు.వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు సలాది సతీష్,సచివాలయ కన్వీనర్ కోలా ఏసు, కర్రా చిన్నా పంచాయతీ కార్యదర్శి దాసరి కృష్ణాజీ, విఆర్ఒ, అహ్మద్ అలీషా ఉన్నారు.



ఆధార్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న సర్పంచ్ ఊర్మిళాదేవి

దర్శకరత్న దాసరికి ఘన నివాళి

ప్రజాశక్తి-మండపేట

దర్శకరత్న డాక్టర్ దాసరి నారాయణరావు 76వ జయంతిని మండలంలోని ఏడిద డాక్టర్ దాసరి నారాయణరావు భవన్ లో గురువారం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ బూరిగ ఆశీర్వాదం దాసరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డిఎన్ఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్ట్ కామన ప్రభాకరరావు మాట్లాడుతూ సినీ, రాజకీయ, పత్రికా రంగాల్లో విశేష సేవలందించిన దాసరికి భారతరత్న బిరుదును ప్రదానం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు పాడిశెట్టి సత్యనారాయణ, గంగ్రోతుల రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.



దర్శకుడు దాసరి నారాయణరావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

రైతులను ఆదుకుంటాం

- తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన మంత్రి వేణు, జెసి ధ్యానచంద్ర

ప్రజాశక్తి రామచంద్రపురం

అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఆదుకుంటుందని రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ అన్నారు. భారీ వర్షాలు కారణంగా తడిచిన ధాన్యాన్ని జిల్లా జెసి ధ్యాన చంద్ర తో కలిసి తాళ్లపాలెం వద్ద ఆయన పరిశీలించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ అధికారులు, రైతులు, స్థానిక ప్రజా ప్రతినిధులు సమిష్టిగా నివేదికలు తయారుచేసి ప్రభుత్వానికి అందించేందుకు సన్నద్ధంగా ఉండాలన్నారు. రబీ సీజన్లో వరి పంట ఆశాజనకంగా పండిందని, అకాల వర్షం కారణంగా తడిసిన ధాన్యం పట్ల రైతన్నల్లో ఆందోళన కనిపిస్తోందన్నారు. ఎక్కడైతే ధాన్యం రాశులు తడిచినవో అలాంటి చోట్ల వెంటనే ఉప్పు నీళ్లతో పిచికారీ చేయాలన్నారు. పంట పొలాల్లో వర్షం నీరు చేరిన చోట వాటిని తోడేవిధంగా కార్యక్రమాలు చేపట్టాలని, రైతులు ఆందోళన చెందకుండా ధాన్యాన్ని ఆర్‌బికెల ద్వారా కొనుగోలు చేయడానికి సిఎం జగన్ ఆదేశాలుజారీచేశారన్నారు. నీటి మునిగిన ధాన్యాన్ని అధికారులతో క్షేత్రస్థాయిలో పరిశీలించి తీసుకోవాల్సిన చర్యలను వెంటనే అమలు చేయాలన్నారు. జిల్లాలోని రెవెన్యూ అధికారులు తడిచిన ధాన్యంపై ప్రత్యేక దృష్టిసారించారన్నారు. రైతులు ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా సంబంధిత అధికారులు దృష్టికి తీసుకురావాలని వాటిని పరిష్కరించే విధంగా త్వరితగతిన చర్యలు చేపడతా మన్నారు. నష్టం వాటిలో రైతులు ఆందోళన చెందవద్దని అన్నారు. కార్యక్రమంలో ఎంపిపి అంబటి భవాని, ఆర్‌డిఒ సింధు, తహశీల్దార్ సర్వేశ్వరరావు, వైసిపి నాయకులు వాసంశెట్టి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.పంట నష్టం వాటిల్లిన ప్రాంతాల్లో ఉపాధి కూలీలను ఉపయోగించుకుని రైతులకు సహకరించాలని మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ సూచించారు. ఈ మేరకు మంత్రి తన కార్యాలయంలో రామచంద్రపురం, కె.గంగవరం, కాజులూరు మండలాల వ్యవసాయ అధికారులతోనూ ఎడిఎ జయ రామలక్ష్మి తోను సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. పంట చేలలో నీరు అధికంగా ఉన్న ప్రాంతాలను పరిశీలించి ఉపాధి కూలీలతో పంట బోదెలను, డ్రెయిన్లలోనూ వరద నీరు పోయే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. పడిపోయిన వరి కంకులు తిరిగి లేపి కట్టుకునేందుకు రైతులకు ఉపాధి కూలీలను తీసు కువెళ్లి పనులు చేయించాలని వ్యవసా య అధికా రులకు సూచించారు. కార్యక్రమంలో రామ చంద్ర పురం ఎఒ ఎం.సత్య ప్రసాద్, కె.గంగవరం ఎఒ బలుసు రవి, ఎడిఎ జయ రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



తాళ్ల పాలం వద్ద తడిసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న దృశ్యం



తాతపూడిలో వైద్య సేవలు అందిస్తున్న దృశ్యం

95 మందికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

మండలంలోని తాతపూడి సచివాలయం వద్ద నిర్వహించిన ఫ్యామిలీ ఫిజీషియన్ వైద్య శిబిరంలో 95 మందికి ఉచిత వైద్యపరీక్షలు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా తాతపూడి గ్రామ సర్పంచ్ గూటం శ్రావణి, ఎంపిటిసి సభ్యురాలు జిత్తుక వెంకటలక్ష్మి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పేదలకోసం ప్రభుత్వం ఉచితంగా ప్రవేశపెట్టిన వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అంగర పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ జె.ప్రియాంక ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరంలో పలు వ్యాధులకు సంబంధించి గ్రామంలోని పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం వారికి ఉచితంగా మందులను అందజేశారు. అవసరమైన వారికి వైద్యులు రక్త పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ బి.రామారావు, హెల్త్ సూపర్‌వైజర్ పి.సురేష్, టి.మేరీ మణి, ఎంఎల్‌హెచ్‌పి కె.దీప్తి, 104 సిబ్బంది, ఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వరి కోతలను వాయిదా వేసుకోవాలి

ప్రజాశక్తి-కాట్రేనికోన

అల్పపీడన ద్రోణి ప్రభావంతో రానున్న మూడు రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో రైతులు వరి కోతలను వాయిదా వేసుకోవాలని మండల అధికారులు సూచించారు. గురువారం మండల పరిధిలోని కాట్రేనికోన, పల్లంకూరు గ్రామాలలో జిల్లా ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ భవాని, ఎడిఎ రాజశేఖర్, ఆత్మ పీడీ డాక్టర్ జ్యోతిర్మయి, ఎంపిడిఒ కామేశ్వరరావు, వ్యవసాయ శాఖ అధికారులు ప్రవీణ్, మనోహర్ తదితర అధికార బందం ఆధ్వర్యంలో పొలాలను సందర్శించి రైతులకు పలు సూచనలు చేశారు. అకాల వర్షాల వలన తడిచిన వరి పనులను ధాన్యాన్ని రైతులు కాపాడుకోవాలన్నారు. ధాన్యం మొలకలు రాకుండా ఉప్పు ద్రావణాన్ని పిచికారీ చేయాలని సూచించారు. రైతులు వరి పొలాల్లో ఉన్న పనులను, ధాన్యాన్ని గట్టుకు చేరవేసేందుకు ఉపాధి హామీ పథకంలో వ్యవసాయ కూలీలను ఉపయోగించుకోవచ్చని తెలిపారు.



సూచనలిస్తున్న మండల అధికారులు



జెసిబితో మరమ్మతులు చేయిస్తున్న దృశ్యం

కుంగిన రోడ్డుకు మరమ్మతులు

ప్రజాశక్తి-ఐ.పోలవరం

పైప్‌లైన్ లీకవడంతో రోడ్డు కుంగిపోయింది. దీంతో నాయకలు స్పందించి మరమ్మతుల చేయించారు. మండలంలోని పాతఇంజరం గ్రామ పంచాయతీ పరిధిలో జగనన్న కాలనీ సమీపంలో గురువారం ఆర్ అండ్ బి రోడ్డు పక్కన పైపులైన్ లీక్ వలన రోడ్డు కుంగిపోయింది. టి. కొత్తపల్లి, పెదమడి, ఐ.పోలవరం ప్రజలు ఈ రహదారి ద్వారా యానాం వెళ్లటానికి ప్రయాణీకులు ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక నాయకులు రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు కోరుకొండ సత్యనారాయణ, జెడ్ పి టి సి సభ్యులు ముదునూరి సతీష్ రాజు వెంటనే స్పందించి జెసిబితో కుంగిపోయిన రోడ్డుకు మరమ్మతులు చేయించారు.

మహిళ హత్యపై విచారణ

ప్రజాశక్తి-కొత్తపేట

ఇటీవల మండల పరిధిలోని హత్యకు గురైన పాము లక్ష్మి హత్యకు సంబంధించి ఎస్‌సి, ఎస్‌టి కమిషనర్ ఆదేశాల మేరకు ఆర్‌డిఒ ఎం.ముక్కంటి, తహశీల్దార్ జిడి.కిషోర్ బాబు గురువారం విచారణ జరిపారు. మండల పరిధిలోని ఇందిరా నగర్ గ్రామానికి చెందిన వివాహిత పాము లక్ష్మి గత నెల 15న అదృశ్యమైంది. ఆమె గత నెల 22న పంట పొలంలోని బోరు బావిలో శవమై కనిపించిన సంగతి విదితమే. ఈ సంఘటనపై కుటుంబ సభ్యులు విజయవాడ కమిషనర్ ఫిర్యాదు చేశారు. వారి ఆదేశాల మేరకు మృతురాలు స్వగృహానికి ఆర్‌డిఒ వెళ్లి కుటుంబ సభ్యుల నుంచి సమాచారం తెలుసుకున్నారు. ఎస్‌సి, ఎస్‌టి కమిషనర్‌కు నివేదిక అందజేస్తామని తెలిపారు.



విచారిస్తున్న ఆర్‌డిఒ ముక్కంటి

నేరాలు ఘోరాలు



గాయపడిన యువకులను ఒడ్డుకు చేరుస్తున్న మత్స్యకారులు

ఉప్పుటేరులోకి దూసుకు వెళ్లిన కారు

- బయటకు తీసిన మత్స్యకారులు

- గాయాలతో బయటపడ్డ యువకులు...

ప్రజాశక్తి -యు.కొత్తపల్లి

అమీనాబాద్ శివారు ఉప్పుటేరు కాలువలోకి గురువారం ఓ కారు అదుపుతప్పి దూసుకుపోయింది. ఈ కారులో కాకినాడకు చెందిన ఐదుగురు యువకులు ప్రయాణిస్తున్నట్లు సమాచారం. కోనపాపేటకు చెందిన మత్స్యకారుడు క్రాంతి, స్థానిక మత్స్యకారులు కారులో ప్రయాణిస్తున్న యువకులను బయటికి తీసి రక్షించారు. కాకినాడ నుండి పేరుమూళ్ళపురం వెళుతుండగా అమీనాబాద్ సమీపం వద్ద ఉన్న ఉప్పుటేరులోకి దూసుకు వెళ్లడంతో కారు పూర్తిగా ధ్వంసం అయినట్లు తెలిపారు. కారులో ఉన్న యువకులు గాయాలవడంతో వైద్యం కోసం కాకినాడ ప్రైవేట్ హాస్పటల్ కు తరలించారు. అయితే కారులో ప్రయాణించిన యువకులు కాకినాడలో చదువుతున్న విద్యార్థులుగా సమాచారం. విషయం తెలుసుకున్న కొత్తపల్లి ఎస్ఐ రామ లింగేశ్వరరావు సంఘటనా స్థలానికి చేరుకుని జెసిబి, స్థానికుల సహాయంతో కారును బయటికి తీయించారు..

ఇనుము చోరీ కేసులో మరో వ్యక్తి అరెస్ట్

ప్రజాశక్తి - యానాం

దరియాలతిప్ప వద్దనున్న రిలయన్స్ ఇండస్ట్రీస్‌లో ఐరన్ ప్లేట్స్‌ను దొంగిలించిన కేసులో ఇప్పటికే నలుగురు వ్యక్తులు అరెస్టు కాగా పరారీలో ఉన్న మరో వ్యక్తి నల్లా రాజును బుధవారం రాత్రి అరెస్ట్ చేసినట్లు ఎస్సై శేరు నూకరాజు తెలిపారు.గురువారం నల్లా రాజుని కోర్టులో హాజరు పరచగా ఏడు రోజులు రిమాండ్ విధించినట్లు తెలిపారు.



అధికారులు ఆటోలో స్వాధీనం చేసుకున్న పిడిఎస్ బియ్యం

పలుచోట్ల పిడిఎస్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి- యంత్రాంగం

తూర్పుగోదావరి జిల్లాలో గురువారం పలుచోట్ల అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యాన్ని సివిల్ సప్లయి అధికారులు స్వాధీనంచేసుకున్నారు.

రాజమహేంద్రవరంఅక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యాన్ని సివిల్ సప్లయ్ అధికారులు గురువారం స్వాధీనం చేసుకున్నారు. తూర్పు గోదావరి జిల్లాలోని కోరుకొండ, రాజమహేంద్రవరం మధ్య అధికారులు ఆకస్మిక తనిఖీలు చేస్తున్నారు. ఒక్క ఆటోలో 20 వివిధ రంగుల ప్లాస్టిక్ బస్తాలలో సుమారు 1000 కేజీల పిడిఎస్ బియ్యాన్ని గుర్తించారు. ఈ బియ్యాన్ని రాజమహేంద్రవరం ప్రాంతము అన్నపూర్ణమ్మపేటకు చెందిన ఆటోడ్రైవరు ఎస్.సత్యనారాయణ, ఎ.చిన్న కోలమూరుకు తరలిస్తున్నారు. ఈ పిడిఎస్ బియ్యం రాజమహేంద్రవరం ప్రాంతము అన్నపూర్ణమ్మపేటకు చెందిన విశ్వేశ్వరరావుకు చెందినవి. అధికారులు స్వాధీనం చేసుకున్న విలువ సుమారు రూ.2,40,000. బియ్యం తరలిస్తున్న ఆటోను సివిల్ సప్లయి అధికారులు సీజ్ చేసి 6-ఎ క్రింద కేసు నమోదు చేశారు. పైన తెలిపిన వ్యక్తులు ఇద్దరు, సంబంధిత వారిపై క్రిమినల్ కేసు నమోదు కొరకు రాజానగరం పోలీసు స్టేషన్‌కు సిఫారసు చేశారు. ఈ తనిఖీల్లో కార్యాలయ ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ అధికారి భార్గవ మహేశ్, కానిస్టేబుల్స్ లోవరాజు, రెవెన్యూ, సివిల్ సప్లయి అధికారులు పాల్గొన్నారు. రాజమహేంద్రవరంలోని మున్సిపల్ కాంప్లెక్స్ లోని ఒక అద్దె షాపు నెం ఈ 17ను బియ్యం అక్రమ నిల్వకు సంబంధించిన విశ్వసనీయ సమాచారంపై గురువారం విజిలెన్స్ అధికారులు, రెవెన్యూ మరియు సివిల్ సప్లయి అధికారులు కలిసి సదరు షాపును తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో 72 బ్యాగ్ లలో సుమారు 3600 కేజీల పిడిఎ్ బియ్యంను గుర్తించటమైనది. ఈ బియ్యం రాజమహేంద్రవరానికి చెందిన లచ్చిరెడ్డి సురేష్ చంద్‌కు చెందినది. ఈ బియ్యానికి సంబంధించి ఎటువంటి బిల్లులు లేనందున సివిల్ సప్లయి అధికారులు సీజ్‌చేసి, 6-ఏ క్రింద కేసు నమోదు చేశారు. ఈ బియ్యం విలువ రూ.1,94000, లచ్చిరెడ్డి సురేష్ చంద్, సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ కేసు నమోదు కొరకు సిఫారసు చేయటమైనది.

వేటకు వెళ్లి బాలుని మృతి

ప్రజాశక్తి-కాట్రేనికోన



పాలెపు జగన్ (ఫైల్ ఫొటో)

మండల పరిధిలోని తీర ప్రాంత గ్రామమైన పల్లం గ్రామంలో గురు వారం స్నేహితు లతో కలసి ఉప్పుటేరులో చేప లను వేటకు వెళ్లిన పాలెపు జగన్ (14) మృతి చెందాడు. వేసవి సెలవులు కావడంతో తమ తల్లిదండ్రులకు చేదోడుగా ఉంటుందని చేపలవేటకు స్నేహితులతో కలిసి వెళ్లిన జగన్ వెళ్లాడు. ఉప్పుటేరులో అవగాహనలేక పోవడంతో లోతుగా ఉన్నచోట నీటిలో దిగడంతో నీట ప్రవాహంలో కొట్టుకుపోయాడు. వెంటనే స్థానికులు అతని తల్లిదండ్రులు పడవల సహాయంతో ఉప్పుటేరులో గాలించగా, వంతెన సమీపంలోని అతని తండ్రికే బాలుడి మృతదేహం దొరకడంతో అతను కన్నీరుమున్నీరయ్యాడు. ఈ ఘటనతో పల్లం గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి.

యానాం వార్తలు



ఉత్తీర్ణత శాతంపై వైస్ ప్రిన్సిపాల్ చిత్రతో మాట్లాడుతున్న ఆర్ఎఒ మునిస్వామి

ఇంటర్ ఫలితాలపై ఆర్ఎఒ ఆరా

ప్రజాశక్తి - యానాం

టంగుటూరి ప్రకాశం పంతులు ప్రభుత్వ జూనియర్ కళాశాల 2022-23 విద్యా సంవత్సరానికి సంబంధించి విద్యార్థుల ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలపై ఆర్ఎఒ మునిస్వామి వైస్ ప్రిన్సిపాల్ వి.చిత్రను ఆరా తీశారు. ఈ మేరకు ఉత్తీర్ణత శాతం తగ్గడంపై గురువారం కళాశాలలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. గత ఏడాది పోలిస్తే ఈఏడాది ఉత్తీర్ణత శాతం పెరిగిందని కళాశాల సిబ్బంది చెబుతున్నారు. గత మూడేళ్లుగా ఉత్తీర్ణత శాతం తగ్గడంపై అలాగే అధ్యాపకులపై వస్తున్న విమర్శలు వల్లే తనిఖీ నిర్వహించారని పలువురు బాహాటంగా చర్చించుకుంటున్నారు. విద్యార్థులకు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసినప్పటికీ ఉత్తీర్ణత శాతం ఎందుకు తగ్గుతుందని పలువురు ఆరోపిస్తున్నారు.



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న మున్సిపల్ కమిషనర్, వర్తక సంఘ సభ్యులు

ప్లాస్టిక్ నిషేధానికి వ్యాపారులు సహకరించాలి

యానాం పట్టణంలో పాలిథిన్ బ్యాగ్ల నిషేధానికి వ్యాపారులు సహకరించాలని మున్సిపల్ కమీషనర్ ద్విజ్ గోయల్ అన్నారు. .గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో వ్యాపారులు బ్రాందీషాపుల యాజమాన్యాలు, రెస్టారెంట్లు యజమానులు, తోపుడుబళ్ళ వ్యాపారులతో ప్లాస్టిక్ నిషేధంపై సమావేశాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇకపై ప్లాస్టిక్ బ్యాగ్లు వాడే వ్యాపారులపై జరిమానా విధిస్తామని హెచ్చరించారు. అయితే యానాం వర్తక సంఘం అధ్యక్షుడు నల్లా వెంకన్న మాట్లాడుతూ ప్రస్తుతం యానాంలో వ్యాపారాలు తక్కువగా ఉన్నాయని జరిమానా వేస్తే వ్యాపారులు ఇబ్బందులు పడతారని కావున ప్లాస్టిక్ నిషేధానికి సమయం ఇవ్వాలని కోరారు. జూన్ 5 వరకు గడువు ఇవ్వాలని వ్యాపారులు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలపై రూపొందించిన కరపత్రాన్ని మున్సిపల్ కమిషనర్ ద్విజ్ గోయల్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఎఇ మేడిశెట్టి రామలింగేశ్వర రావు, ఖండవల్లి రామకష్ణ, వ్యాపారులు గాజుల శ్రీబ్రహ్మానందం(బాబి), చెక్కల అరుణ్ కుమార్,నల్లం నాగబాబు,కాపగంటి గోపాలకష్ణ,శ్రీనివాస్ తోపుడు బళ్ల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ధర్మకర్తల మండలికి దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మండలం తిరుపతి గ్రామంలోని శ్రీ శంగార వల్లభ స్వామి ఆలయ ధర్మకర్తల మండలి సభ్యుల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆలయ ఇఒ పులి నారాయణమూర్తి గురువారం తెలిపారు. దేవదాయ ధర్మాదాయ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ధర్మకర్తల మండలి నియామకం జరుగుతుందన్నారు. అర్హులైన వారు 20 రోజుల్లోగా తమ దరఖాస్తులను దేవదాయ ధర్మాదాయ శాఖ ఉప కమిషనర్ కాకినాడ కార్యాలయంలో అందజేయాలన్నారు.

వైభవంగా సత్యదేవుని వన విహారోత్సవం





దేవస్థానం గార్డెన్లలో సత్యదేవుని వన విహారోత్సవం, గ్రామోత్సవం

ప్రజాశక్తి - అన్నవరం

అన్నవరం సత్యదేవుని వార్షిక కళ్యాణోత్సవాలలో భాగంగా ఐద రోజు గురువారం నిర్వహించిన స్వామి, అమ్మవార్ల వనవిహారోత్సవం కన్నుల పండువగా జరిగింది. కొండదిగువన గల దేవస్థానం ఉద్యానవనంలో ఈ నిర్వహించిన కార్యక్రమంలో అక్కడ వివిధ జాతుల పూలమొక్కలతో ప్రత్యేక వేదికను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. దేవస్థానం ఇఒ ఎస్.ఆజాద్ సమక్షంలో అర్చకులు స్వామి, అమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పించి ఈ వన విహార వేడుక ముగించారు. అనంతరం రాత్రి 9 గంటలకు వెండిరథంపై స్వామి, అమ్మవార్లకు గ్రామ పురవీధులలో గ్రామోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు యాత్రికులను అలరించాయి.



కొండపైన సత్యదేవుని హుండీల ఆదాయం లెక్కిస్తున్న సిబ్బంది

సత్యదేవుని కి హుండీల హుండీల ఆదాయం 1.74 కోట్లు

అన్నవరం సత్యదేవునికి హుండీల లెక్కింపు ద్వారా రూ.1,74,78,440 ఆదాయం లభించింది. గురువారం కొండపైన దేవస్థానం ఇఒ ఎస్.ఆజాద్,. పాలక మండలి సభ్యులు బద్రి సమక్షంలో దేవస్థానం అధికారులు 36 రోజుల్లో వచ్చిన వివిధ హుండీల ఆదాయాన్ని లెక్కించారు. ఈ లెక్కింపులో నగదు తో పాటు 280 గ్రాముల బంగారం, ఒక కేజీ వెండి ఇంకా వివిధ దేశాలకు చెందిన కరెన్సీ లభించింది. అయితే గత సంవత్సరం ఇవే రోజుల్లో సత్యదేవునికి 1.33 కోట్లు మాత్రమే ఆదాయం రావడంతో గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరం 40 లక్షలు ఆదాయం పెరిగిందని దేవస్థానం అకౌంట్ విభాగం అధికారి వై.అప్పారావు తెలిపారు.

వాహనాలకు జిపిఎస్ సిస్టమ్ ఏర్పాటు చేయండి

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్



వెహికల్ యార్డును పరిశీలిస్తున్న కమిషనర్ మహేష్‌కుమార్

పారిశుధ్యం, ఇంజనీరింగ్, టౌన్‌ప్లానింగ్ పరిధిలో పనిచేసే ప్రతీ ఒక్క వాహనానికి గ్లోబల్ పొజిషనింగ్ సిస్టమ్ (జీపీఎస్)ను అమలు చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఆర్.మహేష్‌కుమార్ ఆదేశించారు. గురువారం ఆయన అధికారులతో కలిసి బొందగుంట లోని వెహికల్ యార్డును సందర్శించారు. అక్కడ ఉన్న కంపాక్టర్లు, జెసిబిలు, సెప్టిక్ ట్యాంక్ క్లీనర్లు సహా మొత్తం 59 వాహనాలను నిలుపుదల చేసే ప్రాంతాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రానున్న వర్షాకాలన్ని దృష్టిలో ఉంచుకుని ఆయా వాహనాల అవసరాన్ని బట్టి పూర్తిస్థాయిలో వినియోగంలోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా ఈ వాహనాల కథలికలు, సమయవేళలను ఎప్పటికప్పుడు గుర్తించి పర్యవేక్షించేందుకు ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలని ఆదేశించారు. ముఖ్యంగా ప్రతీ ఒక్క వాహనానికి జీపీఎస్ సిస్టమ్ పెట్టాలని ఎంహెచ్‌వో డాక్టర్ పృథ్వీచరణ్‌కు సూచించారు. అలా చేయడం వల్ల వాహనాలపై పనిచేసే సిబ్బంది పనితీరు మెరుగుపడడంతో పాటు ఆయా వాహనాలు ఎక్కడెక్కడ ఏ ప్రాంతంలో ఉన్నాయో సమాచారం అందుబాటులో ఉంటుందన్నారు. ప్రజలకు మరిన్ని మెరుగైన సేవలు కూడా అందించగలమని కమిషనర్ పేర్కొన్నారు. వాహనాలపై పనిచేసే డ్రైవర్లు, ఉద్యోగులు మరింత సమర్థవంతంగా పనిచేయాలన్నారు. ఆయన వెంట ఎంహెచ్‌వో డాక్టర్ పృద్వీచరణ్, ఇఇ వెంకట్రావు, ఎఇ విరూపాక్షం, శానిటరీ ఇన్‌స్పెక్టర్ లాజర్ పాల్గొన్నారు.

700 వీధి కుక్కలకు వ్యాక్సినేషన్

ప్రజాశక్తి - పెద్దాపురం

పట్టణ పరిధిలో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో చేపట్టిన కుక్కల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా గురువారం నాటికి 700 కుక్కలకు యాంటీ రేబిస్ వ్యాక్సినేషన్ వేసినట్లు మున్సిపల్ సానిటరీ ఇన్‌స్పెక్టర్ దావీదు రాజు తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ కుక్కలకు ఈ వ్యాక్సినేషన్ చేయటం వల్ల కుక్కలు మనుషులను కరిచినా రేబిస్ వ్యాధి మనుషులకు సోకదన్నారు. ప్రతి వీధిలో మున్సిపల్ సిబ్బంది కుక్కలను పట్టుకుంటే పశు సమర్ధక శాఖ సిబ్బంది వ్యాక్సినేషన్లు వేస్తున్నారన్నారు. వ్యాక్సినేషన్ వేసిన కుక్కలను గుర్తించేందుకు రంగుల ట్యాగ్ వేస్తున్నారన్నారు. పెద్దాపురం పట్టణ పరిధిలోని 29 వార్డుల అన్ని వీధుల్లో కుక్కలకు వ్యాక్సినేషన్ వేసిన అనంతరం రెండవ విడత కార్యక్రమంలో భాగంగా కుక్కల సంతతి పెరగకుండా కుక్కలకు ఆపరేషన్లు చేస్తారన్నారు. కార్యక్రమానికి ప్రజలందరూ సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు.



కుక్కలకు వ్యాక్సిన్ వేస్తున్న మున్సిపల్ సిబ్బంది

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి -రౌతులపూడి

శుక్రవారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు రౌతులపూడి సబ్ స్టేషన్ పరిధిలో రౌతులపూడి రూరల్ పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఎఇ కె. రత్నాలరావు గురువారం తెలిపారు ఈ పరిధిలో గల అన్ని గ్రామాలలో విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయనకోరారు.

ఎస్పి సతీష్ కుమార్‌ను కలసిన దొరబాబు

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్



ఎస్పి సతీష్ కుమార్‌కు పుష్ప గుచ్ఛం అందచేస్తున్న దొరబాబు

కాకినాడ జిల్లా నూతన ఎస్పి ఎస్.సతీష్ కుమార్‌ను గురువారం ఎపి స్టేట్ హౌసింగు కార్పొరేషన్ చైర్మన్, పెద్దాపురం నియోజకవర్గం వైసిపి ఇన్‌చార్జి దవులూరి దొరబాబు. మర్యాద పూర్వకంగా కలిశారు. గురువారం కాకినాడ ఎస్పి కార్యాలయానికి వెళ్లి దొరబాబు ఎస్పి సతీష్ కుమార్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించిన కొత్తపల్లి ఎస్ఐ రామలింగేశ్వరరావు

ఉప్పాల్లో ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్

'ప్రజాశక్తి' కథనానికి స్పందన

ప్రజాశక్తి -యు.కొత్తపల్లి

ఉప్పాడ రింగ్ రోడ్ లో కొత్తపల్లి ఎస్ఐ రామలింగేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ గురువారం రాత్రి నిర్వహించారు సోమవారం ప్రజాశక్తి దినపత్రికలో ట్రాఫిక్కు అంతరాయం మద్యం సేవించి ద్విచక్ర వాహనాలు నడుపుతున్నారని వెలువడిన వార్త కథనానికి కొత్తపల్లి పోలీసులు స్పందించారు కాకినాడ నుండి వచ్చిన ద్విచక్ర వాహనాలను, ఆటోలను నిలుపుదల చేసి. డ్రంక్ అండ్ డ్రైవ్ ను నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్ఐ రామలింగేశ్వరరావు మాట్లాడుతూ యువత మద్యం సేవించిద్విచక్ర వాహనా లను నడుపుతున్నారన్న సమాచారంతో ఉప్పాడ రింగ్ రోడ్‌లో డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించినట్లు తెలిపారు కుటుంబ సభ్యులతో వచ్చిన పర్యాటకులకు ఎటువంటి ఆటంకం జరగకుండా చూస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

నిధుల్లేక ఆగిపోయిన జల జీవన్ మిషన్ పనులు

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మండల పరిధిలోని 23 గ్రామాల్లో అన్ని ఇళ్లకు ఉచితంగా మంచినీటి కుళాయిలు ఏర్పాటు చేయుటమే కాకుండా ఆ గ్రామాల్లో మంచినీటి ఎద్దడి ఏర్పడకుండా మంచినీటి బోర్లతో సహా అన్ని సదుపాయాలు కల్పించేందుకు ప్రారంభించిన జల జీవన్ మిషన్ పనులు నిధులు లేక అర్ధాంతరంగా నిలిచిపోయాయి. ఈ పథకానికి సంబంధించి పెద్దాపురం మండలంలో రూ 5 కోట్లతో పనులు పూర్తి చేయవలసి ఉంది. ఈ నిధుల్లో సగం కేంద్ర ప్రభుత్వం,సగం రాష్ట్ర ప్రభుత్వం భరిస్తాయి. పెద్దాపురం మండల పరిధిలో 23 గ్రామ పంచాయితీలుండగా ఇప్పటివరకు రూ 34 లక్షలతో వాలుతిమ్మాపురం,రూ 24 లక్షల తో కొండపల్లి కొత్తూరు,రూ 14 లక్షల తో సిరివాడ గ్రామాల్లో మాత్రమే పనులు పూర్తయ్యాయి.మిగిలిన 20 గ్రామాల్లో 9 గ్రామాల్లో 90 శాతం పనులు,8 గ్రామాల్లో 50 శాతం పనులు,3 గ్రామాల్లో 20 శాతం పనులు మాత్రమే పూర్తయ్యాయి.గ్రామాల్లో చేపట్టిన ఈ పనులకు సంబంధించి చేసిన పనులకు బిల్లులు పూర్తిస్థాయిలో మంజూరు కాకపోవటంతో కాంట్రాక్టర్లు పనులు నిలిపివేశారు.

త్వరలోనే పనులు ప్రారంభిస్తారు

జలజీవన్ పనులు నిలిచిపోయిన విషయంపై ఆర్డబ్ల్యూఎస్ జెఇ అప్పల రాజును ప్రజాశక్తి వివరణ కోరగా త్వరలోనే ఈ పనులు ప్రారంభించేందుకు కృషి చేస్తున్నామన్నారు.

25న వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభ

ప్రజాశక్తి - ఏలేశ్వరం

అనకాపల్లిలో ఈనెల 25న జరిగే అఖిల భారత వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం 5 వ రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ కేంద్ర కమిటీ సభ్యులు బుగత బంగార్రావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఏలేశ్వరంలో గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేదలకు వంద రోజులు పని కల్పించే పథకంలో మోడీ సర్కార్ మార్పులు చేయడం అన్యాయం అన్నారు. కేంద్రం బడ్జెట్లో కేటాయించిన నిధులతో వంద రోజులు కాదు కదా 15 రోజులు పని చేయడానికి మాత్రమే సరిపోతాయన్నారు. లిబరేషన్ జిల్లా కార్యదర్శి ఏగుపాటి అర్జునరావు మాట్లాడుతూ బీహార్ శాసనసభ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ సత్యదేవరామ్, జాతీయ కార్యదర్శి దిరేంద్రఝ, రాష్ట్ర కార్యదర్శి నైనాలశెట్టి మూర్తి ఈ సభలకు హాజరవుతారని అన్నారు. సమావేశంలో మానుకొండ లచ్చుబాబు, రేచు కట్ల సింహాచలం, సామిరెడ్డి నారాయణమూర్తి, మహిళా నాయకులు ఉన్నారు.

రాష్ట్రంలో పెరిగిన నిరుద్యోగం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

వైసిపి ప్రభుత్వ పాలనలో ఆంధ్రప్రదేశ్లో నిరుద్యోగ సమస్య విపరీతంగా పెరగడంతో ఆంధ్ర రాష్ట్ర యువత మాదక ద్రవ్యాలకు బానిసలు అవుతు న్నారని కాకినాడ సిటీ మాజీ ఎంఎల్ఎ వనమాడి కొండబాబు విమర్శిం చారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు దేశం మొత్తానికి ఆహారం అందించి అన్నపూర్ణగా నిలిచిన రాష్ట్రం నేడు వైసిపి ప్రభుత్వ పాలనలో గంజాయి మాదకద్రవ్యాల అక్రమ రవాణాకు హబ్‌గా మారిందని విమర్శించారు. ప్రతిరోజు కొన్ని లక్షల టన్నులు గంజాయి సరిహద్దులు దాటితున్నా వాటిని తరలించే బడా బాబులపై కేసులు మాత్రం నామ మాత్రమేనన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆంధ్ర రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య బాగా పెరగడంతో ఉద్యోగ అవకాశాలు లేక యువత చెడు వ్యసనాలకు బానిసలు అవుతున్నారన్నారు. విదేశీ పెట్టుబ డులకు అత్యంత ప్రాధాన్యత ఉన్న ఆంధ్రప్రదేశ్లో నేడు జే- టాక్స్ కు భయపడి పెట్టుబడుదారులు ఇతర రాష్ట్రాలకు తరలిపోతున్నారని విమర్శించారు.

6న జడ్జి క్వార్టర్స్‌కు శంకుస్థాపన

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ప్రత్తిపాడు కోర్టు ఆవరణలో నూతనంగా నిర్మించనున్న న్యాయమూర్తుల రెసిడెన్షియల్ క్వార్టర్స్ నిర్మాణాలకు ఈ నెల 6న తేదీన శంకుస్థాపన చేయనున్నటుట ప్రత్తిపాడు కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు చిట్టంశెట్టి పుల్లయ్య తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా జడ్జి గంధం సునీత, హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ మనవేంద్రనాథ్ రాయ్, జస్టిస్ టి.మల్లికార్జునరావు హాజరు కానున్నారని తెలిపారు.



జిల్లా జడ్జి గంధం సునీతను ఆహ్వానిస్తున్న బార్ అసోసియేషన్ సభ్యులు

ప్రభుత్వ భూమిపై పెత్తందారుని కన్ను

- మా స్థలాలు మాకివ్వాలంటూ బాధితుల ధర్నా

- విచారణ చేపడతామంటున్నహౌసింగ్ ఎఇ

ప్రజాశక్తి -కాకినాడ కార్పొరేషన్

గత తెలుగు దేశం ప్రభుత్వ హయాంలో 2018లో మంజూరు చేసిన తమ స్థలాలు తమకు ఇవ్వాలంటూ తూరంగి స్వామి నగర్ ఏరియాలో గురువారం ధర్నా చేశారు. వివిధ కేటగిరీలలో క్యాన్సర్ బాధితులు, వితంతువులు, హెచ్ఐవి బాధితులు, రోడ్డు ప్రమాదంలో భర్తను కోల్పోయిన వారు, జనరల్‌కి చెందిన 63 మంది లబ్ధిదారులకు చిన్న స్వామీనగర్ ప్రభుత్వ స్థలంలో వేసిన అప్రూవల్ లే అవుట్‌లో పట్టాలు కేటాయించారు. ఈ స్థలం స్థానిక పెత్తందారులకు కనబడడంతో ప్రభుత్వ లేఔట్‌ను ప్రైవేట్ లేఅవుట్‌గా మార్చి వేరే వ్యక్తులకు అమ్మారు. విషయం తెలుసుకున్న ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ 2019 ఎన్నికల అనంతరం వైసిపి ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక గత ప్రభుత్వంలో వేసిన అప్రూవల్ లే అవుట్ అని అనధికారికంగా స్థానిక 42వ డివిజన్ వైసిపి ఇన్‌ఛార్జి కోరాడ దుర్గ ప్రసాద్ మార్పు చేసి లే ఔట్‌కి అనుకుని ఉన్న కాకినాడ కోటిపల్లి రైల్వేలైన్ భూమిని ఆక్రమించుకుని 63 పట్టాల స్థలాన్ని 93 ప్లాట్స్‌గా విభజించి బయట వ్యక్తులకు విక్రయించారని స్థానికులు ఆరోపిస్తున్నారు. లబ్ధిదారులు తమకు కేటాయించిన పట్టాలకు స్థలాలు చూపించాలని కోరడంతో అదిగో చూపిస్తాం. ఇదిగో చూపిస్తాం అని కోరాడ దుర్గాప్రసాద్, కరాటే రాము, ఆకుల సత్తిబాబులు సర్ది చెప్పుకుంటు వచ్చేవారని, అసలైన లబ్ధిదారులు వద్ద ఉన్న ఒరిజినల్ పట్టాలు తీసుకుని వేరే పట్టా మార్చి ఇస్తామని తమను ఉద్దేశ పూర్వకంగా మోసం చేశాడని ఆరోపించారు. మోసపోయమని తెలుసుకున్న బాధితులు న్యాయం చేయాలని కోరుతున్నారు. దీనిపై హౌసింగ్ ఎఇ స్వామి గురువారం ఆ ప్రాంతానికి చేరుకుని విచారణ చేపట్టగా, ప్రభుత్వ స్థలాలను ప్రైవేట్ స్థలాలుగా ఎలా మార్చారో వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.



కబ్జా అయిన ప్రభుత్వ స్థలం



తమ పట్టాలు చూపుతున్న బాధితులు



మాట్లాడుతున్న ఎఇ స్వామి



కబ్జా స్థలంలో మొదలుపెట్టిన ఇంటి నిర్మాణం

గంజాయి పట్టివేత : ముఠా అరెస్ట్

ప్రజాశక్తి-బిక్కవోలు



గంజాయితో పట్టుబడిన నిందితులతో పోలీసులు

బలభద్రపురంలో తొస్సిపూడి వెళ్లే బ్రిడ్జి వద్ద గంజాయి స్మగ్లింగ్ చేస్తున్న వ్యక్తులను గురువారం బిక్కవోలు పోలీసులు అరెస్ట్‌చేశారు. ఎస్ఐ బుజ్జి బాబు తెలిపిన వివరాల ప్రకారం.. తమకు అందిన సమాచారం మేరకు పోలీస్ సిబ్బంది బలభద్రపురం బ్రిడ్జి వద్దకి వెళ్లారు. పోలీసులను చూసి చింతపల్లి మండలం కోటగుమ్మంకు చెందిన పాంగి మోహన్‌కుమార్ చూసి పారిపోయాడు. అతన్ని పట్టుకొని విచారించగా మొత్తం నలుగురు వ్యక్తులు ఉన్నట్టు ఇద్దరు కొనడానికి వచ్చినట్లు అతను తెలిపాడు. కొత్తపేట మండలం మూలగురువు గ్రామానికి చెందిన పాంగి వినోద్, చింతపల్లి మండలం కోటగుమం గ్రామానికి చెందిన సింగి రెడ్డి కృష్ణార్జున్, జగ్గంపేట మండలం నీలాద్రిరావు పేట కు చెందిన కర్రి శైవేష్‌కుమార్‌లను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి వారి నుంచి 30 కేజీలు గంజాయి స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ సుమారు రూ.46,200 ఉంటుందని, నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ బుజ్జిబాబు తెలిపారు.

ప్రజా సంక్షేమమే సిఎం జగన్ లక్ష్యం

ప్రజాశక్తి - పెద్దాపురం

ప్రజా సంక్షేమమే సిఎం జగన్ లక్ష్యమని హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు అన్నారు.పెద్దాపురం పట్టణ పరిధిలోని 24, 26 వార్డుల సచివాలయం పరిధిలో గురువారం హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించారు ప్రజా సంక్షేమాన్ని దష్టిలో పెట్టుకుని ప్రజలందరూ ముఖ్యమంత్రి జగన్‌కు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు, వైస్ చైర్మన్లు నెక్కంటి సాయి ప్రసాద్, కనకాల మహాలక్ష్మి, మున్సిపల్ కౌన్సిలర్లు పేరిశెట్టి అంబిక,బొబ్బిలి వీర వెంకట దుర్గ,ముప్పన శ్యామలాంబ ,కౌన్సిల్ కో-ఆప్షన్ సభ్యులు వాసంశెట్టి గంగ,రఫీ, వైసిపి నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

4వ రోజు విద్యార్థులకు సమ్మర్ క్యాంప్

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

బాలమందిరం, జన విజ్ఞాన వేదిక జిల్లా శాఖ ఆధ్వర్యంలో మాధవ పట్నం జమునా నగర్ లో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్‌లో గురువారం సాయంత్రం జరిగిన కార్యక్రమంలో హేండ్ రైటింగ్ స్కిల్స్, కంప్యూటర్ విజ్ఞానం,బాలల పత్రిక "చిట్టి ఊహలు"రూపకల్పన అంశాలపై శిక్షణ తరగతులు జరిగాయి. జన విజ్ఞాన వేదిక విద్యా విభాగం జిల్లా కన్వీనర్ గోపాలకృష్ణ అధ్యక్ష తన స్థానిక కళామందిరంలో నాలుగవ రోజు సమ్మర్ క్యాంప్ నిర్వహించారు. గురువారం రిసోర్స్ పర్సన్ అంగర లక్ష్మీ దుర్గా భవాని కంప్యూటర్ విజ్ఞానంపై వివరించారు పిల్లలే ఎడిటర్స్‌గా మారి రూపొందించుకొనే చిట్టి ఊహలు బాలలపత్రికను కార్యశాలలో తయారు చేసుకున్నారు. అనంతరం హేండ్ రైటింగ్ స్కిల్స్ తరగతులను నిర్వహించారు. నేటి సమ్మర్ క్యాంప్‌లో రామకృష్ణ సేవాసమితి నిర్వాహకులు కె.గోపాలకష్ణ ముఖ్య అతిథిగా హాజరై బాలల సమగ్ర వికాసానికి సమ్మర్ క్యాంప్స్ దోహదపడతాయని అన్నారు. సేవాసమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.